నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
08.
nipuna
Every Wednesday Free Supplement
27 మార్చి 2024
పేజీలు 8

**ముంబయి రైల్వే స్టేషన్**

ముంబయి రైల్వే స్టేషన్ పేరును జగన్నాథ్ శంకర్ సేఠ్ పేరు మీదుగా మార్చాలని మహారాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. జగన్నాథ్ శంకర్ సేఠ్ ఒక సామాజిక సంస్కర్త. విద్యావేత్త. ముంబయి నగర నిర్మాతగా ఆయనకు పేరు ఉంది.

**లామిటీయే:** భారత్, సీషెల్స్ లామిటియే పేరుతో మార్చి 18 నుంచి 27 వరకు సీషెల్స్‌లో సైనిక విన్యాసాలు నిర్వహించారు.

## రోజులు-ప్రాధాన్యం

**మార్చి 21**


- జాతి వివక్ష వ్యతిరేక అంతర్జాతీయ రోజు. అలాగే అంతర్జాతీయ నౌరోజు రోజు, వరల్డ్ డౌన్ సిండ్రోమ్ రోజు, ప్రపంచ అటవీ దినోత్సవంగా కూడా నిర్వహిస్తారు.

**మార్చి 20**

- వరల్డ్ ఓరల్ హెల్త్ డేగా నిర్వహిస్తారు.

**మార్చి 18**

- ఏటా మార్చి 18న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ డే గా నిర్వహిస్తారు. భారత దళాలకు ఇది ఆయుధాలను సమకూర్చే సంస్థ. 41 విభాగాలుగా ఉంది. 2021లో కార్పొరేట్ సంస్థగా మార్చి విలీనాల ద్వారా, ఏడు సంస్థలుగా చేశారు. ఈ సంస్థను నాలుగో సైనిక బలగంగా, భారత సైన్యానికి వెన్నెముకగా భావిస్తారు.




**మార్చి 16**

- ఏటా మార్చి 16న జాతీయ వ్యాక్సినేషన్ డేగా నిర్వహిస్తారు.

**మార్చి 15**

- ప్రపంచ వినియోగదారుల రోజు ఏటా మార్చి 15న నిర్వహిస్తారు. జాతీయ వినియోగదారుల రోజు డిసెంబర్ 24.



**యునెస్కో**

- వారసత్వ ప్రదేశాల ఎంపికకు సంబంధించి టెంటేటివ్ జాబితాలో మధ్యప్రదేశ్‌లోని ఆరు ప్రదేశాలకు చోటు దక్కింది. అవి..
  1. గ్వాలియర్ కోట
  2. ధమ్నర్ చారిత్రక నిర్మాణం
  3. భోజేశ్వర్ మహాదేవ్ ఆలయం
  4. చంబల్ లోయలోని రాతి చిత్రకళ ప్రదేశాలు
  5. ఖూనీ భండారా
  6. మండ్లలోని రామ్‌నగర్‌లో గోండ్ మెమోరియల్

**ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ**

- ఈ ఏడాది ఒలింపిక్ క్రీడలు పారిస్‌లో నిర్వహించనున్నారు. ప్రారంభ వేడుకలకు రష్యా, బెలారస్ దేశాల క్రీడాకారులను అనుమతించరాదని ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ నిర్ణయించింది. ఈ సంస్థకు డైరెక్టర్‌గా మెక్ లియాడ్ వ్యవహరిస్తున్నారు.

**ప్రపంచ వాతావరణ సంస్థ**

- 2023 సంవత్సరం అత్యంత ఉష్ణోగ్రతను నమోదు చేసిందని జెనీవా కేంద్రంగా పని చేసే ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది. పారిశ్రామికీకరణ పూర్వపు స్థితితో పోలిస్తే 1.45 డిగ్రీల సెల్సియస్ ఉందని వెల్లడించింది. అయితే పునరుత్పాదక శక్తి కూడా క్రమంగా పెరుగుతుందని, ఇది మంచి పరిణామమని వెల్లడించింది.

## అంతర్జాతీయం

**ఐపీహెచ్ఈ**

- దీని పూర్తి రూపం ఇంటర్నేషనల్ పార్ట్‌నర్‌షిప్ ఫర్ హైడ్రోజన్ అండ్ ఫ్యూయల్ సెల్స్ ఇన్ ది ఎకానమీ. ఈ సంస్థలో 23 దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. ఈ సంస్థ 41వ స్టీరింగ్ సమావేశం మార్చి 18 నుంచి 22 వరకు న్యూఢిల్లీలో నిర్వహించారు. హైడ్రోజన్ సాంకేతికత, ఫ్యూయల్ సెల్స్‌ల వినియోగాన్ని పెంచడం, వీటి లభ్యత సులభతరం చేయడం ప్రధాన లక్ష్యం.

**యూఎన్‌డీపీ**

- మానవాభివృద్ధి సూచీలో భారత్ 134వ స్థానంలో నిలిచింది. 1990 నుంచి ఐక్యరాజ్య సమితి కార్యక్రమం ఈ సూచీని విడుదల చేస్తుంది. విద్య, జీవన ప్రమాణాలు తదితర అంశాల ఆధారంగా ఈ సూచీని రూపొందిస్తారు. దీనిలో స్విట్జర్లాండ్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో నార్వే, ఐస్‌లాండ్ నిలిచాయి.

**ఆనంద సూచీ**

- ప్రపంచ ఆనంద సూచీలో ఫిన్లాండ్ అగ్రస్థానంలో ఉంది. ఫిన్లాండ్ మొదటి స్థానంలో నిలవడం వరుసగా ఇది ఏడోసారి. డెన్మార్క్ 2, ఐస్‌లాండ్ 3, స్వీడన్ 4, ఇజ్రాయెల్ 5, నెదర్లాండ్స్ 6, నార్వే 7, లక్సెంబర్గ్ 8, స్విట్జర్లాండ్ 9, ఆస్ట్రేలియా 10వ స్థానాల్లో నిలిచాయి. భారత్ 126వ స్థానంలో ఉంది. చివరన అఫ్గానిస్థాన్ నిలిచింది.

**వడ్డీ రేటు విధానం**

- రుణ వడ్డీ రేటు విధానానికి బ్యాంక్ ఆఫ్ జపాన్ స్వస్తి పలికింది. ఈ పద్ధతిని 2016లో ఆ దేశం ప్రవేశపెట్టింది. ఖాతాదారులు దాచుకున్న నగదుపై సాధారణంగా వడ్డీ చెల్లిస్తుంది సంబంధిత బ్యాంక్. కానీ రుణ వడ్డీ విధానంలో బ్యాంకులు వడ్డీ చెల్లించకపోగా కొంత మొత్తం వసూలు చేస్తారు. దీంతో ఖాతాదారులు బ్యాంక్‌లో డబ్బులు దాచుకోకుండా వ్యయం చేసేందుకు ఇష్ట పడతారు. ఫలితంగా వస్తు, సేవల కొనుగోలు పెరిగి ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుంది.

**రాజీనామా**

- వియత్నాం అధ్యక్షుడు వొ వ్యాన్ థౌంగ్ రాజీనామా చేశారు. పార్టీ నియమావళిని ఉల్లంఘించారన్న అభియోగాలు రావడంతో తొలగించక ముందే ఆయన రాజీనామా చేశారు.

**రైయాన్**

- రైయాన్ అనే ఒక నౌకను హైజాక్ చేశారు. ఇది బల్గేరియాకు చెందింది. అయితే దీన్ని భారత్ కాపాడింది.

**పోఖారా**

- నేపాల్‌లోని పోఖారాను పర్యాటక రాజధానిగా ఆ దేశం ప్రకటించింది.




**టైగర్ ట్రయంఫ్**

- టైగర్ ట్రయంఫ్ పేరుతో భారత్, అమెరికా దళాలు సైనిక విన్యాసం నిర్వహించాయి. మార్చి 18 నుంచి 30 వరకు ఇది కొనసాగింది. అమెరికాలోని ఈస్టన్ సీబోర్డ్‌లో ఈ విన్యాసం జరిగింది.

**ఎస్‌సీడబ్ల్యూ-ఆర్‌పీఎఫ్**

- మానవ అక్రమ రవాణాను అడ్డుకొనేందుకు జాతీయ మహిళా కమిషన్, రైల్వే భద్రతా దళం ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. జాతీయ మహిళా కమిషన్ ఒక చట్టబద్ధమైన సంస్థ. మానవ అక్రమ రవాణాను నిరోధించేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడంతో పాటు, క్రమం తప్పకుండా వర్క్ షాప్‌లను నిర్వహిస్తుంది.




**స్టార్టప్ మహాకుంభ్**

- స్టార్టప్ మహాకుంభ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. మార్చి 18 నుంచి 20 వరకు ఇది కొనసాగింది. స్టార్టప్‌ల వృద్ధి, వాటి పాత్రను

## జాతీయం

తెలియజేయడంతో పాటు పలు గణాంకాలను విడుదల చేశారు. స్టార్టప్‌ల వ్యవస్థలో భారత్ మూడో స్థానంలో ఉంది. 1.25 లక్షల అంకుర సంస్థలు ప్రస్తుతం పనిచేస్తున్నాయి, 12 లక్షల యువత ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు.

**ఎస్ఎస్ఎల్ఎన్‌జీ**

- దీని పూర్తి రూపం స్మాల్ స్కేల్ లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్. అంటే సూక్ష్మ తరహా ద్రవీకృత సహజ గ్యాస్. ఈ తరహా సంస్థ తొలిసారి మధ్యప్రదేశ్‌లోని విజయ్‌పూర్‌లో ఏర్పడింది. గెయిల్ ఇండియా దీన్ని ఏర్పాటు చేసింది. పరిశ్రమలు, ఇతర వాణిజ్య అవసరాలకు సహజ గ్యాస్‌ను అందించేందుకు ఇది ఉద్దేశించింది.

**గ్రిడ్-ఇండియా**

- గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు మినీ రత్న హోదాను కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సంస్థను 2009లో ఏర్పాటు చేశారు. దీని ప్రధాన కేంద్రం న్యూఢిల్లీలో ఉంది.

**సఖి యాప్**

- బహుళ అవసరాలు తీర్చే ఒక యాప్‌ను సఖి పేరుతో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, ఇస్రో సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. సఖి పూర్తి రూపం- స్పేస్-బార్న్ అసిస్టెంట్ అండ్ నాలెడ్జ్ హబ్ ఫర్ క్ర్యూ ఇంటరాక్షన్. గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా అంతరిక్షానికి వెళ్లే వ్యోమగాముల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వారి డైట్ షెడ్యూల్‌తో అనుసంధానాన్ని కలిగి ఉండేందుకు ఇది ఉద్దేశించింది.

**పీఎం సూరజ్ పోర్టల్**

- ప్రధాన్ మంత్రి సామాజిక్ ఉత్థాన్ అండ్ రోజ్‌గార్ ఆధారిత్ జన్‌కల్యాణ్ అనే పోర్టల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇది సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖలో భాగంగా పనిచేస్తుంది. సామాజికంగా వెనుకబడిన తరగతులకు ఆర్థికంగా సాధికారత చెందేలా చేయడమే దీని ప్రధాన లక్ష్యం.

**పామాయిల్ ప్రాసెసింగ్**

- దేశంలో తొలి పామాయిల్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. మిషన్ పామాయిల్ అనే పథకంలో ఇది భాగం. ఇది కేంద్ర ప్రాయోజిత పథకం. 2021లో ప్రారంభించారు. పామాయిల్ సాగును పెంచడం ద్వారా దిగుమతి భారాన్ని 2025-26 నాటికి తగ్గించుకోవాలన్నది లక్ష్యం.


**ఇండోర్ ఆక్వాటిక్ సెంటర్**

- దేశంలో తొలి ఇండోర్ అథ్లెటిక్ స్టేడియం, ఇండోర్ ఆక్వాటిక్ సెంటర్‌ను ఒడిశా ముఖ్యమంత్రి బిజూపట్నాయక్ ప్రారంభించారు. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం ప్రాంగణంలోనే దీన్ని నిర్మించారు.




## తెలంగాణ

**పాండవుల గుట్ట**



- జయశంకర్ భుపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టను భూ-వారసత్వ ప్రదేశంగా గుర్తించారు. హిమాలయాల కంటే ఇది పురాతనమైంది. 1990లో ఈ గుట్టను గుర్తించారు. ఇందులో రాళ్లపై చిత్రకళను చూడొచ్చు. ఆకుపచ్చ, ఎరుపు, పసుపు, తెలుపు రంగులతో స్వస్తిక్, చతురస్రాలు, సర్కిల్స్, పులి, చిరుత బొమ్మలను చిత్రించారు.

**వైర్‌లెస్ చార్జర్ ఆవిష్కరణ**

- వైర్లు అవసరం లేని చార్జర్‌ను పేర్లి సురేశ్ బాబు ఆవిష్కరించారు. వైర్‌లెస్ ల్యాప్‌టాప్ చార్జర్ విత్ కూలింగ్ ప్యాడ్ అని దీనికి పేరు పెట్టారు. ఈ ఆవిష్కరణకు ఆయనకు యూకే మేధోహక్కు లభించింది. వైట్రిసిటీ పరిజ్ఞానాన్ని వినియోగించి ఆయన దీన్ని తయారు చేశారు.

**ఏపీ భవన్ విభజన**

- ఢిల్లీలోని ఏపీ భవన్‌ను తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పంచింది. తెలంగాణకు 41.68% నిష్పత్తి దక్కింది. విస్తీర్ణం దృష్ట్యా పరిశీలిస్తే 8.245 ఎకరాలు తెలంగాణకు దక్కాయి. దీని విలువ రూ.4132.08 కోట్లు ఉంటుంది.

**పట్టు గుడ్ల తయారీ కేంద్రం**



- మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం ఎల్లక్కపేట సమీపంలోని దసిలి పట్టు గుడ్ల తయారీ కేంద్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. దేశంలో మొత్తం ఈ తరహా కేంద్రాలు పద్దెనిమిది ఉన్నాయి. ఐదేళ్ల నుంచి సుమారు 2.80 లక్షలకుపైగా దసిలి పట్టు గుడ్లు ఉత్పత్తి చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి వరకు మొత్తం 3.27 లక్షలతో అగ్రస్థానాన్ని పొందింది. పట్టుగూళ్లను పండించే రైతులు ఈ కేంద్రాల నుంచి పట్టు గుడ్లను కొనుగోలు చేస్తారు.

**కులగణనకు నిధులు**

- రాష్ట్రంలో కులగణనకు రూ.150 కోట్లు కేంద్రం కేటాయించింది. కులగణన చేపట్టడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర బలహీన వర్గాల్లో విద్య, ఉపాధి, సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాలు పెరిగేందుకు వీలుంటుందని ప్రభుత్వం భావిస్తుంది.

**ప్రకృతి పర్యాటక అభివృద్ధిపై కమిటీ**

- రాష్ట్రంలో అటవీ ప్రాంతాల లోపల, వెలుపల పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. పర్యాటక అభివృద్ధి అవకాశాలు ఉన్న ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ప్రాజెక్టుల అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు కమిటీ వేసింది. ఇందులో 15 మంది సభ్యులు ఉంటారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

## వార్తల్లో వ్యక్తులు

**పుతిన్**



- రష్యా ఎన్నికల్లో మరోసారి పుతిన్ విజయం సాధించారు. ఆ దేశ అధ్యక్షుడిగా బాధ్యతలను చేపట్టబోతున్నారు. ఈ దఫా ఆయన పదవీ కాలం పూర్తి చేస్తే, గడిచిన 200 సంవత్సరాల్లో సుదీర్ఘ కాలం ఆ దేశానికి సారథ్యం వహించిన వ్యక్తిగా రికార్డును సొంతం చేసుకోనున్నారు.

**నవ్‌నీత్ కుమార్**

- ప్రసార భారతి కొత్త చైర్‌పర్సన్‌గా నవ్‌నీత్ కుమార్ సెహ్‌గల్ నియమితులయ్యారు.

**ఉమ రెలే**

- ముంబయిలోని నలంద నృత్యకళా మహా విద్యాలయ ప్రిన్సిపాల్ ఉమా రెలేకు ప్రతిష్ఠాత్మక మహారాష్ట్ర గౌరవ్ అవార్డు దక్కింది.

**సుల్తాన్ అల్ జబీర్**

- కాప్-28 సదస్సు అధ్యక్షుడు సుల్తాన్ అల్ జబీర్‌కు ప్రతిష్ఠాత్మక సెరావీక్ నాయకత్వ అవార్డ్ దక్కింది. ఎస్-పీ సంస్థ ఈ అవార్డును ప్రకటిస్తుంది.

**టీఎం కృష్ణ**

- చెన్నైలోని మ్యూజిక్ అకాడమీ ఇచ్చే సంగీత కళానిధి అవార్డ్ 2024కు తోడుర్ మాడభూషి కృష్ణకు ఇచ్చారు.

**వినయ్ కుమార్**



- రష్యాకు నూతన రాయబారిగా వినయ్ కుమార్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఆయన మయన్మార్ దేశానికి రాయబారిగా విధులు నిర్వహించారు.

**దయానా స్మారక అవార్డ్**

- సామాజిక సేవ అందించే వారికి ఇచ్చే ప్రతిష్ఠాత్మక దయానా స్మారక అవార్డును ఈ ఏడాది భారత్‌కు చెందిన ఉదయ్ భాటియా, మానసి గుప్తాలకు ప్రకటించారు.

**ప్రభా వర్మ**



- 33వ సరస్వతి సమ్మాన్ అవార్డును ప్రముఖ మలయాళ రచయిత ప్రభా వర్మకు ప్రకటించారు. రౌద్ర సాత్వికం అనే పుస్తక రచనకు ఆయనను ఎంపిక చేశారు. బిర్లా సంస్థ ఈ అవార్డును ఏర్పాటు చేసింది.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

